ఆదివారం SUNDAY 30.6.2024
కరీంనగర్ KARIMNAGAR || పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14 + 32 Pages SUNDAY supplement
సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 05 || వెల (Price) రూ.8.00
PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

ఆదివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి పగలు 12-19 వరకు. నక్షత్రం: రేవతి ఉదయం 7-34 వరకు, తదుపరి అశ్విని. వర్జ్యం: రాత్రి 2-38 నుంచి తెల్లవారుజామున 4-09 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-14 నుంచి సాయంత్రం 6-53 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-08 నుంచి సాయంత్రం 6-00 వరకు. అమృతకాలం: రాత్రి 11-34 నుంచి రాత్రి 1-06 వరకు.





## దక్షిణాఫ్రికాపై ఉత్కంఠ విజయం

- విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా విజృంభణ
- సూర్యకుమార్‌యాదవ్ సంచలన క్యాచ్
- క్లాసెన్, డికాక్ పోరాటం వృథా
- మరోమారు సఫారీలకు నిరాశ
- సంబురాల్లో యావత్ దేశం
- ప్రముఖుల ప్రశంసల వెల్లువ

**టీ 20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్‌కోహ్లీ**

# జయహో భారత్

## టీ20 ప్రపంచకప్ మనదే.. రెండోసారి విశ్వవిజేత

ఎన్ని గుండెకోతలు! ఎంత వేదన!! ఒకటా రెండా? దశాబ్దకాలంగా అందినట్టే అందుతూ చేజారుతున్న ఐసీసీ ట్రోఫీ ఎట్టకేలకు భారత్ సొంతమైంది. గత ఏడాది కాలంలో మూడుసార్లు ఐసీసీ టోర్నీల్లో ఫైనల్ వరకు వెళ్లినా అన్నిసార్లు నిరాశే ఎదురైంది. నిరుడు స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో చేతులదాకా వచ్చిన ట్రోఫీని కంగారూలు పట్టుకుపోతుంటే హృదయం ముక్కలవని క్రికెట్ అభిమాని లేడంటే అతిశయోక్తి లేదు. 2011లో ధోనీ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత మళ్లీ ఐసీసీ టోర్నీ మన దరిచేరలేదు. ఆ తరువాత ఐదు సార్లు ఫైనల్ వరకూ చేరినా కప్పు దక్కలేదు. కానీ ఈసారి కరేబియన్ గడ్డ మీద మాత్రం 140 కోట్ల అభిమానుల కల నెరవేరింది. కోట్లాది అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. 17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన.. ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది.

వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

భారత్ గ్రూప్ మ్యాచ్‌ల నుంచి సూపర్-8లో కూడా ఓటమి ఎరుగకుండా ఫైనల్ చేరింది. సెమీఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను సునాయాసంగానే ఓడించిన భారత్‌కు ఫైనల్‌లో దక్షిణాఫ్రికా గట్టి పోటీనిచ్చింది. అయితే గత33 ఏండ్లుగా క్రికెట్ వరల్డ్ కప్ సఫారీలకు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. › 14



# డీ శ్రీనివాస్ కన్నుమూత

- జూబ్లీహిల్స్ స్వగృహంలో గుండెపోటుతో మృతి
- నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం
- పీసీసీ అధ్యక్షుడిగా, రాష్ట్ర మంత్రిగా సేవలు
- ప్రధాని మోదీ, సీఎం రేవంత్, కేసీఆర్ సంతాపం
- మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నివాళులు
- నిజామాబాద్‌కు భౌతికకాయం తరలింపు › 10
- అధికారిక లాంఛనాలతో నేడు అంత్యక్రియలు

## మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ హఠాన్మరణం



**ఉదయం అస్వస్థత.. హైదరబాద్ తరలిస్తుండగా గుండెపోటు**

**జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు**

› 10


# ఏకపక్ష విచారణ

- వాదనలు వినకుండా వేలకోట్ల నష్టమని ఎలా అంటారు?
- ఇద్దరు ముఖ్యమంత్రుల సమక్షంలో ఒప్పందం జరిగింది
- ప్రభుత్వరంగ సంస్థలకు ప్రభుత్వాలు లంచాలిస్తాయా?
- పవర్ ప్లాంట్లకు బొగ్గు కేటాయించేది కేంద్ర ప్రభుత్వం
- రాష్ట్రానికి జరిగిన మేలును కమిషన్ పరిగణించడం లేదు
- ఒకపక్షం వాదనతో కమిషన్ ఏకీభవించడం బాధాకరం
- కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే విచారణ జరుగుతున్నట్టున్నది
- పవర్ కమిషన్‌పై విద్యుత్తుశాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి
- జస్టిస్ నర్సింహారెడ్డికి అన్ని అంశాలు లేఖ రాశానని వెల్లడి




హైదరాబాద్, జూన్ 29 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు ఒప్పందాలు, పవర్‌ప్లాంట్ల నిర్మాణం విషయంలో జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని విద్యుత్తు శాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఇరుపక్షాల వాదనలు పూర్తిగా వినకుండానే వేలకోట్ల నష్టం వాటిల్లిందని కమిషన్ ఎలా నిర్ధారిస్తుందని ప్రశ్నించారు. శనివారం ఆయన తెలంగాణభవన్‌లో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషన్‌కు తాను రాసిన లేఖను జగదీశ్‌రెడ్డి విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి యూనిట్ విద్యుత్తును రూ.3.90 చొప్పున కొనుగోలు చేసిన నాటి పరిస్థితులను వివరించారు. ఆ సమయంలో ప్రభుత్వరంగ సంస్థల నుంచి విద్యుత్తును యూనిట్‌ను రూ.17 చొప్పున కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉన్నదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిన వెంటనే ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణను ఇరుకునపెట్టాలని చూశారని ఆరోపించారు. భద్రాచలంలోని ఏడు మండలాలు, సీలేరు పవర్ ప్రాజెక్టును ఏపీలో కలిపిన విషయాన్ని గుర్తుచేశారు. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా కేసీఆర్‌పై నింద వేయాలనే ఉద్దేశంతోనే కమిషన్ ఆరోపణలు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్తు డిమాండ్ మేరకు విద్యుత్తు ప్రాజెక్టుల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని స్పష్టంచేశారు. ఛత్తీస్‌గఢ్‌తో కుదుర్చున్న ఒప్పందంలో కేసీఆర్‌తోపాటు నాడు ఆ రాష్ట్ర సీఎంగా రమణ్‌సింగ్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. విద్యుత్తు ఒప్పందాలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలు ప్రభుత్వరంగ సంస్థల మధ్య జరిగాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలు, › 2వ పేజీలో

## భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌పై పిడుగు



- యూనిట్-1లో అగ్నిప్రమాదం
- నిలిచిన విద్యుత్తు ఉత్పత్తి
- కోట్లలో నష్టం జరిగే అవకాశం

› 2




## సర్కారు తప్పిదం.. దివ్యాంగులకు శాపం!

- నాడు మెడికల్ టెస్టులు లేకుండానే ఎంపిక..
- నేడు అనర్హులంటూ పోస్టింగ్ నిరాకరణ
- హెచ్‌హెచ్ విభాగంలోనే 35 మందికిపైగా రిజెక్ట్
- వీహెచ్, ఓహెచ్ ఇతర విభాగాల్లో మరెన్నో?
- తదుపరి మెరిట్ అభ్యర్థికైనా ఇవ్వని వైనం › 8
- కాంగ్రెస్ సర్కారుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

## జీహెచ్‌ఎంసీలోకి కంటోన్మెంట్ బోర్డు



- విలీనానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- సివిల్ ఏరియా ఆస్తులు, వసతులు
- గ్రేటర్ హైదరాబాద్‌కు బదిలీ › 3
- కేసీఆర్ ప్రభుత్వ కృషికి ఫలితం

